సంపుటి : 8
సంచిక : 250
పేజీలు : 3

మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

గురువారం 09.04.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## కాల్పుల విరమణ శాశ్వత శాంతికి దారి తీస్తుంది

• ఒప్పందాన్ని స్వాగతించిన భారత్



**టీ మీడియా, ఏప్రిల్ 8, ఢిల్లీ బ్యూరో:** అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ స్వాగతించింది. రెండు వారాల కాల్పుల విరమణ పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి దారి తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. యుద్ధం వల్ల ఆ ప్రాంతంలో ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొంది. ప్రపంచ ఇంధన సరఫరాతో పాటు అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిందని తెలిపింది. ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్చలు, దౌత్యపరమైన సంప్రదింపులే సరైన మార్గాలని వెల్లడించింది. అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగాలని తాము కోరుకుంటున్నట్లు విదేశాంగశాఖ స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌తో రెండు వారాల కాల్పుల విరమణ, సైనిక చర్యను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన తర్వాత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ సలహాను జారీ చేసింది. అలాగే, హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకల గురించి భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడారు. ఇప్పటికే అనేక నౌకలు హర్మూజ్ జలసంధిని దాటాయని, గల్ఫ్ దేశాల్లోని భాగస్వాములందరితో సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు. భారత నౌకలను వీలైనంత త్వరగా వెనక్కి తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# కొత్త బస్సు రూ.1.3 కోట్లు




## పాత బస్సుకు రూ.1.5 కోట్లు
## తెలంగాణ ఆర్టీసీ ఈ-కిట్ టెండర్లు




**టీ మీడియా, ఏప్రిల్ 8, హైదరాబాద్ బ్యూరో :** కాలుష్య నియంత్రణలో భాగంగా 240 డీజిల్? బస్సులను ఈ-వాహనాలుగా మార్చేందుకు పిలిచిన టెండర్లలో ఆర్టీసీ తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. రెండు కంపెనీలే సాంకేతికంగా అర్హత సాధించాయి. అయినప్పటికీ మళ్లీ రీ-టెండర్లకు వెళ్లకుండా అధికారులు వాటితోనే ముందుకెళ్లడం గమనార్హం. అయితే సాధారణంగా ఎల్?-1 గుత్తేదారుకే టెండరు కేటాయించడం ఆనవాయితీ కాగా, ఆర్టీసీ మాత్రం ఎల్?-1కు 200, ఎల్?-2కు 40 బస్సులను కేటాయించింది.

### ఒక్కో బస్సుకు రూ.కోటిన్నరా..?

హైదరాబాద్, పుణేకు చెందిన రెండు ప్రైవేటు సంస్థలు ఈ ఎలక్ట్రిక్? కిట్లు అమర్చి, నిర్వహణ చేపట్టనున్నాయి. డీజిల్? బస్సును ఎలక్ట్రిక్?గా మార్చేందుకు ఆయా సంస్థలు ఒక్కో కిట్?కు రూ.65-70 లక్షలు కోట్? చేసినట్లు సమాచారం. ఈ మొత్తాన్ని 7 సంవత్సరాల పాటు ఈఎంఐల రూపంలో ఆర్టీసీ చెల్లించనుంది. దీనికి అసలు, వడ్డీ కలిపి ఒక్కో బస్సుకు రూ.1.5 కోట్లు చెల్లించనున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో పాత బస్సులకు అంత భారీ ఖర్చు పెట్టనుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ విధానంలో బస్సు ఛాసిస్?లో డీజిల్? ట్యాంకు తీసి, రెట్రోఫిట్మెంట్?లో ఐదారు బ్యాటరీలు బిగించాలి. వీటి బరువు, ఇతర పరికరాలు కలిపి 2 వేల కిలోల పైనే ఉంటుంది. ఇంత అదనపు బరువును ఛాసిస్? మోయడం కష్టమని, దీర్ఘకాలంలో విరిగే అవకాశం ఉంటుందని ఇంజినీరింగ్? నిపుణులు చెబుతున్నారు.

### రూ.1.26 కోట్ల అదనపు ఆదాయం

ప్రస్తుత విధానంలో బస్? బాడీ పాతదే ఉంటుంది. కానీ సాధారణంగా ప్రయాణికులు కొత్త బస్సుల్ని ఎక్కేందుకు ఇష్టపడతారు. కొత్త బస్సుకు కి.మీ.కి అదనంగా రూ.20 వరకు ఆదాయం వస్తుందని ఆర్టీసీ అధ్యయనాల్లోనూ తేలింది. అంటే ఒక కొత్త బస్సుకు రోజుకు రూ.5 వేల నుంచి రూ.6 వేల చొప్పున లెక్కిస్తే ఏడేళ్లకు రూ.1.26 కోట్ల అదనపు ఆదాయం వస్తుంది. పాత బస్సుల ఎలక్ట్రిక్? కిట్ల కోసం ప్రైవేటు సంస్థలకు చెల్లించే మొత్తంతో 400కి పైగా కొత్త డీజిల్? బస్సులను కొనుగోలు చేయవచ్చు.

### వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అయితే

కొత్త ఆర్డినరీ డీజిల్? బస్సు రూ.34 లక్షల నుంచి రూ.38 లక్షల్లో వస్తుంది. ఆరేడేళ్ల పాత డీజిల్? బస్సులను గ్రేటర్? హైదరాబాద్?లో మరో ఆరేడేళ్ల వరకు నడపవచ్చు. కాలుష్య కోణంలో డీజిల్?వి తీసేసి, ఎలక్ట్రిక్? బస్సులే నడపాలనుకుంటే ఒక్కో కొత్త బస్సు సుమారు రూ.1.3 కోట్లకు వస్తుంది. కేంద్రం ఇచ్చే వయబిలిటీ గ్యాప్? ఫండింగ్?ను పరిగణనలోకి తీసుకుంటే ఈ మొత్తం సుమారు రూ. కోటి మాత్రమే. డీజిల్? దాని స్థానంలో కొత్త ఎలక్ట్రిక్? బస్సును నడిపితే ఏడాదికే రూ. కోటి ఆదాయం అదనంగా వస్తుంది.

### రూ.2 లక్షల ప్రయోజనం: ఆర్టీసీ ఎండీ

నగరంలో వాయు నాణ్యత సూచీ తరచూ 100 నుంచి 200 మధ్య నమోదవుతోంది. ఈ నేపథ్యంలో ఈవీలు శబ్ద, వాయు కాలుష్య ఉద్గారాలను తగ్గిస్తాయి. పెట్రోల్?, డీజిల్? వాహనాల నుంచి ఈవీలను ఎంపిక చేసుకోవడం ఇంధన ఆధారిత కాలుష్యం గణనీయంగా తగ్గి జాతీయ వాయుశుద్ధి కార్యక్రమం లక్ష్యాలు నెరవేరే అవకాశం ఉంది.'ఒకే సంస్థ ఆధిపత్యం ఉండొద్దనే ఎల్?-1తో పాటు ఎల్?-2కూ పనులు కేటాయించాము. కానీ ఆ బస్సుల సంఖ్య తక్కువే ఉంది. పాత డీజిల్? బస్సుల్ని రెట్రో ఫిట్? చేసి ఎలక్ట్రిక్?గా మార్చడం వల్ల ఆర్థికంగా లాభమే. ఏడేళ్లలో ఆ సంస్థలకు చెల్లించే మొత్తం ఒక్కో బస్సుకు రూ.కోటిన్నర వరకు అవుతున్నా, కి.మీ వారీగా చూస్తే ఒక్కో కి.మీ.కి దాదాపు రూ.24 చెల్లిస్తాం. ఈ విధంగా ఏడాదికి రూ.2 లక్షల ప్రయోజనం చేకూరుతుంది' నాగిరెడ్డి, ఆర్టీసీ ఎండీఅన్నారు.

## వాటా రాకపోవడంతో హరీశ్‌రావు
# దుష్ప్రచారం చేస్తున్నారు

• మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం



**టీ మీడియా, ఏప్రిల్ 8, హైదరాబాద్ బ్యూరో:** నాదర్‌గుల్ భూముల విషయంలో బీఆర్?ఎస్? నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తరపున కేరళం ప్రచారానికి వెళ్లామని, తాము కేరళం ప్రచారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షనేతలు అబద్ధాలు ప్రచారం చేశారని తెలిపారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో 3 సంస్థలకు అప్పటి గత ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని అన్నారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ప్రస్తుత ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్?లతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.హరీశ్‌రావు వాటా రాకపోవడంతోనే : హరీశ్‌రావు చెప్తున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారని, భూములు పొందిన వారు నాలా కర్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారని, వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అవి ప్రభుత్వ భూములు అని చెప్పి సుప్రీంకోర్టులో తాము కౌంటర్ వేశామని అన్నారు. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ తమ మీద నిందలు వేస్తున్నారని, నాదర్‌గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్‌రావు ఇవాళ తెరపైకి తెచ్చారని, ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదని స్పష్టం చేశారు.భూములను నా కుమారుడు కొనలేదు : అబద్ధాలరావు చెప్తున్న కంపెనీల్లో తన కుటుంబ సభ్యులెవరూ లేరని, తన కుటుంబ సభ్యులు ఉన్నట్లు నిరూపించాలని అబద్ధాలరావుకు సవాలు చేస్తున్నానని స్పష్టం చేసారు. వట్టినాగులపల్లి భూముల్లోనూ అబద్ధాలరావుది పూర్తిగా దుష్ప్రచారమని కొట్టిపారేశారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. షా కుటుంబానికి సంబంధించిన భూమిని తన కుమారుడు సహా నలుగురు డెవలప్‌మెంట్‌కు తీసుకున్నారని, వట్టినాగులపల్లి భూములను తన కుమారుడు కొనలేదని వెల్లడించారు.వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు : హోమ్ అనే సంస్థ కొన్న భూమి కొంత ఓఆర్ఆర్‌లో పోయిందని, ఓఆర్ఆర్‌లో పోయిన కొంత భూమిని రికార్డుల నుంచి తొలగించుకోలేదని తెలిపారు. ఓఆర్ఆర్‌లో పోయినంత భూమిని పక్కవాళ్ల భూమి నుంచి కబ్జా చేసే ప్రయత్నం చేశారని, ఆనాడు ప్రభుత్వం అండతో హోం సంస్థ భూఅక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు.స్థానిక ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు చూసి జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. దేవాలయం వంటి శాసనసభలో బీఆర్ఎస్ నేతలు ఎలా ప్రవర్తిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని, ఒక్క ఆధారం చూపకుండానే వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని, సన్నబియ్యం పథకంపై ప్రజల స్పందన చూసి దాని మీద కూడా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హ్యామ్ రోడ్ల నిర్మాణం పూర్తయితే బీఆర్ఎస్ ఉనికి పోతుందని కోమటిరెడ్డిపై దుష్ప్రచారం చేస్తున్నారని, గతంలో వారికి అంటిన బురదను ప్రస్తుత మంత్రులందరికి రుద్దాలని చూస్తున్నారని అన్నారు. ఏ పాలసీ తెచ్చినా ప్రజలందరికీ సమానన్యాయం జరిగేలా రూపొందించామని తెలిపారు.

## ఇరాన్‌కు ట్రంప్ రెండు వారాల గడువు

### కాల్పుల విరమణకు గ్రీన్ సిగ్నల్



**టీ మీడియా, ఏప్రిల్ 8, ఢిల్లీ బ్యూరో:** ఇరాన్‌తో ఒప్పందం కోసం విధించిన గడువును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో రెండు వారాలు పొడిగించారు. అలాగే రెండు వారాల పాటు దాడులు నిలిపివేయనున్నట్లు ప్రకటించారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌ల విజ్ఞప్తి మేరకు ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ట్రంప్ తాజా నిర్ణయంతో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భయాలకు తాత్కాలికంగా తెరపడింది. అటు ఇజ్రాయెల్ కూడా రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకారం తెలిపింది. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌లు తనతో చర్చలు జరిపారని, ఇరాన్‌పై దాడులు నిలిపివేయాలని తనను కోరారని ట్రంప్ తెలిపారు. అలాగే, హర్మూజ్ జలసంధిని పూర్తిగా, తక్షణమే, సురక్షితంగా తెరవడానికి ఇరాన్ అంగీకరించాలనే షరతుకు లోబడి, రెండు వారాలపాటు దాడులను నిలిపివేయడానికి అంగీకరించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇది ఇరువైపులా వర్తించే కాల్పుల విరమణ అవుతుందని ట్రంప్ తెలిపారు. రెండురోజుల గడువు ముగియటానికి దాదాపు రెండు గంటల ముందు ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు.

### 10 పాయింట్ల ప్రతిపాదనకు గ్రీన్‌సిగ్నల్

ఇరాన్ తమకు 10 సూత్రాల ప్రతిపాదనను పంపిందని ఈ సందర్భంగా తెలిపారు. ఆ ప్రతిపాదనను చర్చలు జరపడానికి ఆచరణీయమైన ప్రాతిపదిక అని భావిస్తున్నట్లు వివరించారు. ఇరాన్ హర్మూజ్ జలసంధిని పూర్తిగా, సురక్షితంగా తెరవడానికి అంగీకరిస్తేనే ఈ కాల్పుల విరమణ కొనసాగుతుందని ట్రంప్ చెప్పారు. గతంలోని వివిధ వివాదాస్పద అంశాలన్నిటిపై ఇప్పటికే అమెరికా-ఇరాన్ మధ్య అంగీకారం కుదిరిందని ట్రంప్ తెలిపారు. కానీ, ఈ రెండు వారాల విరామం శాశ్వత ఒప్పందాన్ని ఖరారు చేయడానికి సహాయపడుతుందని అన్నారు. అమెరికా అధ్యక్షుడిగా, పశ్చిమాసియా దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, ఈ దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి చేరువవ్వడం గౌరవంగా భావిస్తున్నానని వెల్లడించారు. అంతర్జాతీయ వాణిజ్యానికి ఇది అత్యంత కీలక మార్గం కావడంతో ఈ అంశం ప్రధానంగా మారింది.

### అమెరికా-ఇరాన్ సీజ్‌ఫైర్‌కు పాకిస్థాన్ స్వాగతం

అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్వాగతం పలికారు. ఈ నిర్ణయం గల్ఫ్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వానికి దోహదం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరు దేశాల ప్రతినిధులను ఏప్రిల్ 10న ఇస్లామాబాద్‌కు ఆహ్వానిస్తూ, శాశ్వత ఒప్పందం కోసం చర్చలు కొనసాగించాలని షెహ్‌బాజ్ షరీఫ్ పిలుపునిచ్చారు. 'ఇరు దేశాల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. శాంతి కోసం వారు చూపిన వివేకం ప్రశంసనీయం. అమెరికా, ఇరాన్ దేశాలు శాంతి, స్థిరత్వం కోసం నిర్మాణాత్మకంగా వ్యవహరించారు. ఇస్లామాబాద్ చర్చలు విజయవంతమై, శాశ్వత శాంతికి దారితీయాలని ఆశిస్తున్నాం' అని షరీఫ్ చెప్పారు.

### ఉద్రిక్త వ్యాఖ్యల తర్వాత మార్పు

ఇదిలా ఉండగా, ఈ నిర్ణయానికి ముందు ట్రంప్ చేసిన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్ జలసంధిని తెరవకపోతే బుధవారం రాత్రితో ఇరాన్ నాగరికత మొత్తం అంతమైపోతుందని హెచ్చరించారు. భారీ విధ్వంసం సంభవించే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. అటు ఇరాన్? కూడా దీటుగా బదులిచ్చింది. అమెరికాను ప్రతిఘటించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. అమెరికాను ఎదుర్కొనేందుకు 15వేల క్షిపణులు, 45వేల డ్రోన్లతో తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఇరు దేశాల హెచ్చరికలతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగించాయి. తాజాగా కాల్పుల విరమణకు రావడంతో ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న భయాలు తెరపడింది. మార్చి 28న ప్రారంభమైన ఈ ఘర్షణ ఇప్పుడు చల్లబడే సూచనలు కనిపిస్తున్నాయి. రెండు దేశాలు వెనక్కి తగ్గి చర్చలు కొనసాగిస్తే, పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి మార్గం సుగమం అవుతుంది. మొత్తంగా, హర్మూజ్ జలసంధిపై అంతర్జాతీయ ఏకాభిప్రాయం రాకపోవడం గ్లోబల్ ఇంధన మార్కెట్లపై ప్రభావం చూపే అవకాశముంది.

## అసోం, కేరళ, పుదుచ్చేరి ఎన్నికలకు సర్వం సిద్ధం

• గురువారం జరగనున్న పోలింగ్

3లో..

## హర్మోజ్ జలసంధికి తెలుగు నేలకు సంబంధం

3లో..

## ఆర్థికానికి ఊతమిచ్చేలా రహదారుల నిర్మాణం

3లో..

## కంపు కొడుతున్న హైటెక్ సిటీ

- చెత్త డంపింగ్ సమస్య

**టీ మీడియా, ఏప్రిల్ 8, హైదరాబాద్ బ్యూరో:** అంతర్జాతీయ ఐటీ దిగ్గజాలకు నిలయంగా ప్రపంచ పటంలో హైదరాబాద్?కు గుర్తింపు తెచ్చింది హైటెక్? సిటీ. ఇక్కడ ఎత్తైన బిల్డింగ్?లే ఉంటాయని అందరూ అనుకుంటారు. ఆ మాట నిజమైనప్పటికీ ప్రస్తుతం అదే ప్రాంతంలో ఐటీ భవనాలకు పోటీగా 'చెత్త కొండలు' వెలుస్తున్నాయి. ఈ విధంగా కొన్ని ఏళ్ల తరబడి సాగుతుండటంతో గుట్టలుగా పేరుకుపోయాయి. ఇప్పుడివి అధికారులకు సవాలుగా, స్థానికులకు శాపంగా మారాయి.

అక్రమార్కుల ఆగడాలు

ఐటీ సంస్థల మధ్య ఈ స్థాయిలో చెత్త పేరుకుపోవటంతో అటువైపుగా వెళ్లే పర్యాటకులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు, అక్రమార్కులు రాత్రికి రాత్రే వ్యర్థాలను అక్కడ కుమ్మరిస్తున్నారు. మాదాపూర్? ప్రాంతంలో ఖాళీ పరిసరాలు దొరికాయంటే చాలు అక్రమ డంపింగ్?కు పాల్పడుతున్నారు. ఆ ప్రాంతంలో ఎప్పుడూ నిర్మాణాలు జరుగుతుండటం వల్ల నిర్మాణ రంగ వ్యర్థాలతో పాటు ప్లాస్టిక్? వస్తువులు సైతం అధికమొత్తంలో పోగవుతున్నాయి. ఇవి చిన్న కొండలను తలపిస్తున్నాయి.

### సమస్యలు ఎదుర్కొంటున్న స్థానికులు

మొదట్లో చిన్న కుప్పలుగా ఉన్న చెత్త రాను రాను గుట్టలుగా తయారైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటివల్ల పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయని వాపోతున్నారు. ఈ విషయంపై గత కొన్నేళ్లుగా జీహెచ్?ఎమ్?సీ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు



ఫలితం లేకుండా పోయిందంటున్నారు. "తొలగిస్తాం" అనే హామీలు కాగితాలకే పరిమితమవుతున్నాయి తప్ప, క్షేత్రస్థాయిలో చర్యలు శూన్యమని స్థానికులు వాపోతున్నారు. మొదట్లోనే ఫిర్యాదు చేసినప్పుడు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదు. ఇప్పుడు ఆ చెత్తను తొలగించడం అధికారుల వల్ల కూడా కావడం లేదన్నారు..

# ప్రతిష్టాత్మకంగా పొలిటికల్ అఫైర్స్ జిల్లా కమిటీ

## -డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి




**టీ మీడియా, ఏప్రిల్ 8, వనపర్తి బ్యూరో :** పొలిటికల్ అఫైర్స్ కమిటీ అత్యంత కీలకమైన ,పటిష్టమైన వ్యూహంతో నిర్ణయాధికారంగా అధిష్టానం లో పనిచేస్తుందని, అలాంటి పొలిటికల్ అఫైర్స్ కమిటీని జిల్లాలో ఏర్పాటు చేయడంతో జిల్లాస్థాయిలో ప్రతిష్టాత్మకంగా మారబోతుందని డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిలతో కలిసి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డిలు హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ... పొలిటికల్ అఫైర్స్ కమిటీ జిల్లాలో ఏర్పాటు చేయడం క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేసినందుకు శుభ పరిమానానికి దోహద పడుతుందన్నారు. అలాగే ఎప్పటికప్పుడు రాజకీయ పరిస్థితులపై సమర్పించడం పార్టీ ఆచూరించాల్సిన వ్యూహాలను కమిటీ ఖరారు చేస్తుందన్నారు. ఈ ఎన్నికలు వచ్చినా టికెట్లు కేటాయింపు రిజర్వేషన్లు వంటి అంశాలపై కీలక నిర్ణయాలపై పార్టీ అంతర్గత వ్యూహరచన, అలాగే సీనియర్ నాయకుల అనుభవాన్ని ఉపయోగించుకుని వారిని భాగస్వామ్యం చేసినందుకు, అధిష్టానం ఆదేశాల మేరకు పొలిటికల్ అఫైర్స్ జిల్లా కమిటీ వేదికగా పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ లో ఉన్న నికార్సైన పార్టీ కార్యకర్తలకు ఓటు హక్కు లేకుండా చేసేందుకు దుర్మార్గమైన ఆలోచనతో ముందుకు వెళ్తోందని దియాబడ్డారు. అందుకోసం క్షేత్రస్థాయిలో సంస్థాగత వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర అధిష్టానం పనిచేస్తుందని మాట్లాడారు. అలాగే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి పాలమూరు ప్రజలకు కోసం అంకితం చేస్తా అని... అబద్ధపు మాటలతో పాలమూరు ప్రజల అమాయకత్వంతో ఆడుకుంది కేసీఆర్ అని అన్నారు. పాలమూరు ప్రజల సుభిక్షంగా ఉండాలంటే.. ముందుగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలి కానీ అలా చేయకుండా కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేసి చరిత్రలో నిలిచిన కేసీఆర్ అన్నారు. ఈ సమావేశంలో మాజీ డిసిసి అధ్యక్షులు శంకర్ ప్రసాద్, రాజేంద్రప్రసాద్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆత్మకూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి, అమరచింత మున్సిపల్ చైర్పర్సన్ సువర్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, కార్యదర్శి విజయలక్ష్మి, ధనలక్ష్మి , కోళ్ల వెంకటేష్, సహదేవు , చంద్రమౌళి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 8, వనపర్తి బ్యూరో** : వనపర్తి పట్టణ కేంద్రంలో గల లక్ష్మీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో రాజేష్ వివాహ వేడుకకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై రాజేష్, సౌమ్య నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో చంద్రశేఖర్ వివాహ వేడుకకు హాజరై చంద్రశేఖర్ ,చందన నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం వనపర్త మండలం చిన్న గుంటపల్లె గ్రామంలో థామస్ కూతురు వివాహ వేడుకకు హాజరై శ్రీను, ఝాన్సీ నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.అదే విధంగా వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన రాములు గౌడ్ కూతురు వివాహం బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో జరిగిన వివాహానికి హాజరై పరమేష్ గౌడ్ ,హరిత నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నందిమల్ల యాదయ్య, జిల్లెల ప్రవీణ్ రెడ్డి ఆవుల చంద్రశేఖర్ యాదవ్, ర గట్టు రాజు, కర్ణాకర్ రెడ్డి, కృష్ణ, భాస్కర్, బంధుమిత్రులు పాల్గొన్నారు. బాబా, ద్వార పోగు విజయ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఏ ఎం వి ఐ శ్రీనివాసరావు**




**టీ మీడియా, ఏప్రిల్ 8,టేక్మాల్ ప్రతినిధి:** రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన చోదకులు, యజమానులు తగిన జాగ్రత్తలు వహించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ ఎం వి ఐశ్రీనివాసరావు సూచించారు. బుధవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని సాలోజి పల్లి గ్రామంలో ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏ ఎం వి ఐ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన డ్రైవర్లకు పలు కీలక సూచనలు చేశారురేడియం స్టిక్కర్లు తప్పనరాత్రి వేళల్లో ప్రమాదాలను నివారించేందుకు ట్రాక్టర్ ట్రాలీల వెనుక భాగంలో తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లను అతికించాలి. దీనివల్ల వెనుక నుంచి వచ్చే వాహనాలకు ట్రాక్టర్లు స్పష్టంగా కనిపిస్తాయి.వాహనానికి సంబంధించిన ఆర్సీ, ఇన్సూరెన్స్ , డ్రైవింగ్ లైసెన్స్ వంటి అన్ని పత్రాలను సక్రమంగా కలిగి ఉండాలి.నిబంధనల ఉల్లంఘన పరిమితికి మించి అధిక లోడుతో వాహనాలను నడపడం ప్రమాదకరం. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా, అక్రమ రవాణాకు పాల్పడినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, ట్రాక్టర్ యజమానులు మరియు డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రాణ నష్టాన్ని నివారించాలని అధికారులు కోరారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**-మంత్రి వాకిటి శ్రీహరి**




**టీ మీడియా, ఏప్రిల్ 8, వనపర్తి బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని పీర్లగుట్టలో నూతనంగా ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించిన ఎస్సీ సంక్షేమ బాలికల హాస్టల్ భవనాన్ని మంత్రి వాకిటి శ్రీహరి, నాగర్కర్నూల్ ఎంపీ మల్లు రవితో కలిసి ప్రారంభించారు. వీరితో పాటు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి కూడా పాల్గొన్నారు.ఈ హాస్టల్ భవనం ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ. 1.20 కోట్ల వ్యయంతో నిర్మించబడినట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మర్రికుంటలోని కేజీబీవీ పాఠశాలలో అదనపు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు రూ. 80 లక్షలతో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి ఎస్సీ సంక్షేమ హాస్టల్ విద్యార్థినులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఎంపీ మల్లు రవి స్వయంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకున్నారని, అందుకే ఆయన సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు ప్రాధాన్యత ఇస్తూ నూతన భవన నిర్మాణానికి సహకరించారని తెలిపారు. వనపర్తిలో ఇంత మంచి హాస్టల్ భవనాన్ని నిర్మించినందుకు ఎంపీని అభినందించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు సైతం ఎంపీ మల్లు రవికి కృతజ్ఞతలు తెలిపారు.ఎంపీ మల్లు రవి విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మునిసిపల్ ఛైర్పర్సన్ మాధవి, వైస్ ఛైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సభకు న్యాయస్థానం అనుమతి ఇవ్వడం శుభపరిణామం

- హరీష్ రావు పర్యటనతో ప్రభుత్వ గుండెల్లో గుబులు
- మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 8, వనపర్తి బ్యూరో :** సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి బుధవారం పత్రికా సమావేశములో సభకు న్యాయస్థానం అనుమతి ఇవ్వడం నాయకులకు,అధికారులకు చెంప పెట్టు అని పత్రికా సమావేశంలో పేర్కొన్నారు.సభలు సమావేశాలు ప్రజల ప్రాథమిక హక్కు,14ఏండ్లు శాంతియుతంగా ఉద్యమం నడిపించాము.సభలు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం ఎందుకు బయపడుతుంది.ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వం పనిచేయాలి.ప్రజాధనం వృథా కాకూడదు అని మా అభిప్రాయం.ప్రజాస్వామ్యంలో నియంతృత్వం పనిచేయదు.వాగ్దానాలు నెరవేర్చడం చేతకాదు కానీ నిరసనను తొక్కివేయడం న్యాయం కాదు.రైతు దీక్షలకు గౌరవ హరీష్ రావ్ సంఘీభావం.రైతులకు బాసటగా నిలవడానికి ఉద్యమం రాష్ట్ర స్థాయికి తీసుకుపోతాం. సభకు అనుమతించి అకారణంగా అనుమతి రద్దు పోలీస్ అధికారులు చేశారు.ఉద్యమాలు బి.ఆర్.ఎస్ పార్టీకి కొత్తకాదు.ఏనాడు శాంతి భద్రతలకు భంగం కలిగించలేదు.సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ప్రతిపక్ష బాధ్యత.పిల్లి శానార్థాలు పెడితే ఉట్టి తెగిపడదు.ప్రభుత్వానికి ప్రజా సమస్యలు తెలుసుకోవడంలో ఓపిక కావాలి.ప్రతిపక్ష,ప్రజా సంఘాల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.ప్రభుత్వ వివక్షతను ప్రశ్నించే మేధావులు ఎక్కడ ఉన్నారు.పోలీస్ అధికారులు ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించడం పద్ధతి కాదు. ప్రభుత్వ పెద్దలు అరాచకానికి పాల్పడుతున్నారు. సమావేశములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,నందిమల్ల.అశోక్,జగదీశ్వర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,మాణిక్యం,వనం.రాములు,వేణు యాదవ్,రఘువర్ధన్ రెడ్డి,దొడ్ల.రాములు,నాగన్న యాదవ్, వెంకట్ సాగర్,సూర్య వశం.గిరి, చిట్యాల.రాము,హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్,సయ్యద్. జెమిల్, తదితరులు పాల్గొన్నారు.




# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**టీ మీడియా ,ఏప్రిల్ 8,పెబ్బేరు:** పెబ్బేరుమున్సిపాలిటీ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ప్రారంభించారు ఎమ్మెల్యే మాట్లాడుతూరైతుల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు పెబ్బేరు చుట్టూ పక్కల పరిధిలో మొక్కజొన్న రైతుల సౌకర్యార్థం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను సంప్రదించి పెబ్బేరులో మొదటిసారి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ప్రభుత్వం మొక్కజొన్న రైతులకు రూ 2400 మంచి మద్దతు ధర కల్పిస్తోందని రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమోదినిరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తప్పతాగి ప్రాణాలు

# తీసావ్ కదరా...

- పాపం ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు



**టీ మీడియా, ఏప్రిల్ 8, హైదరాబాద్:** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని హస్తినాపురంలో మంగళవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మద్యం మత్తులో అతివేగంగా దూసుకొచ్చిన ఓ హోండా సిటీ కారు ఇద్దరు విద్యార్థుల ప్రాణాలను బలిగొనగా, మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. హోండా సిటీ కారు అతివేగంతో అదుపుతప్పి తొలుత రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని, ఆపై బైక్పై వెళ్తున్న ఇద్దరు యువకులను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు వారిని సుమారు 100 మీటర్ల మేర ఈడ్చుకెళ్లి రోడ్డుపై పల్టీ కొట్టింది. ఈ ఘటనలో బైక్పై ఉన్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం.మరణించిన వారు మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ (జుజుజు) రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు శివ, సందీప్ జోహెల్గా పోలీసులు గుర్తించారు.ప్రమాద వార్త తెలియగానే తోటి విద్యార్థులు పెద్ద ఎత్తున ఘటనా స్థలానికి చేరుకున్నారు.తమ తోటి విద్యార్థుల మృతితో ఆగ్రహించిన కాలేజీ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, విద్యార్థులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీగా మోహరించారకారు నడిపిన వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కేసు నమోదు చేసిన వనస్థలిపురం పోలీసులు ప్రమాదంపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అతివేగంతో కారు నడపడమే ఈ విషాదానికి కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# స్లీపర్ బస్సుకు క్లయిమాక్స్ ఫిక్స్..?

## -ఇకపై రోడ్లపై కనిపించవా..?



**టీ మీడియా, ఏప్రిల్ 8, ఢిల్లీ బ్యూరో :**నిన్నటిదాకా పుష్పక విమానాల్లా దర్జాగా తిరిగిన స్లీపర్ బస్సులు.. రేపటిరోజున వాషౌట్ అయిపోతే..! అవును, సీటర్ బస్సులుగా షేపౌట్ చేసుకుంటునే స్లీపర్ బస్సులను తిరగనిస్తామని రూలింగ్ పాస్ కాబోతోంది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆ దిశగానే ఆలోచిస్తున్నాయి. మరి, భారతదేశంలో స్లీపర్ బస్సులపై సంపూర్ణ నిషేధం సాధ్యమేనా? అంటే, వైనాట్ అంటున్నారు ఎక్స్పర్ట్స్. రెండేరెండేళ్లలో మన రోడ్లపై స్లీపర్ బస్సు ఒక్కటైనా కనిపించదు.. అని పక్కా యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధమవుతోంది.మచ్చుకైనా కనిపించని భద్రతాప్రమాణాలు, బోలెడన్ని డిజైన్ లోపాలు , బేఖాతరయ్యే నిబంధనలు.. అన్నీ కలిసి స్లీపర్ బస్సులను నిలువునా తగలెడుతున్నాయి. ప్రయాణీకుల ప్రాణాలను మంటల్లో కలిపేస్తున్నాయి. మనుషులను కళేబరాలుగా మార్చేస్తున్నాయి. కేవలం 4 నెలల గ్యాప్లో ఆరు యాక్సిడెంట్లు జరిగితే 145 మంది చనిపోయారంటే స్లీపర్ బస్సులు ఎంత ప్రమాదకరమో మీకు అర్థమవుతుంది.ప్యాసింజర్ బస్సులకు సంబంధించి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ అని కొన్ని ఉంటాయని తెలుసా..? మన దేశంలో ట్రావెల్ బస్సులు వాటిలో 50 శాతం కూడా పాటించడం లేదు. అత్యంత తక్కువ ఎత్తులో, పూర్తిగా వెనక్కు వాలే ఛాన్స్ లేక.. కనీసం ఆర్మ్ రెస్ట్ ఫెసిలిటీ కూడా లేకుండా ఏర్పాటు చేసిన బెర్తులు అసౌకర్యమే కాదు, మన ఆరోగ్యాల్ని కూడా తినేస్తున్నాయి. ఖర్మకాలి యాక్సిడెంట్ అయితే.. మిగిలేదేముంది? కాలి బూడిదవడమే..!స్లీపర్ బస్సుల్లో ఉండే డబుల్ బెర్త్ అయితే ఇంకా అసౌకర్యం.. ఒకరికొకరు తగలకుండా పడుకోవడం అసాధ్యం. పడుకుంటామనే గాని, అక్కడ కలత నిద్రే తప్ప సౌండ్ స్లీప్ అనేది కల్లే. పైగా, మన భారతీయ రహదారులపై కుషనింగ్ చాలా తక్కువ. బంపీనెస్ లేని రోడ్లపై ప్రయాణమంటే చచ్చేంత కుదుపులు ఖాయం. స్లీపర్ బస్సు డిజైనింగ్లో మెయిన్ ప్రాబ్లమ్ ఏంటంటే, బస్సు ఎత్తు. దీంతో వచ్చే గ్రావిటీ సమస్య. మలుపులు, కుదుపుల దగ్గర స్టీరింగ్ అదుపు తప్పి, ప్రమాదాలకు ఈజీగా దొరికిపోతాయి. సీటర్ బస్సులో మాగ్జిమమ్ 52 సీట్లుంటాయి. దాన్నే 48 బెర్తులతో స్లీపర్ బస్సుగా మార్చేస్తారు. అంతే బస్సు లోపల ఎంత ఇరుగ్గా ఉంటుందో దీన్ని బట్టే అర్థమవుతుంది.ఎమర్జెన్సీ ఎగ్జిట్స్ బ్లాకైపోకుండా ఏమేం ఏర్పాట్లున్నాయి, ఫైర్ డిటెక్షన్ సిస్టమ్స్ ఉన్నాయా లేవా.. ఫైర్ రెసిస్టెంట్ మెటీరియల్తో తయారయ్యే బెడ్డింగ్ ఉందా.. ఇవన్నీ ఆర్టీఓ తనిఖీల్లో రెగ్యులర్గా చెక్ చేసే పరిస్థితే లేదు. అందుకే, ఇలా నెలకోసారైనా మంటల్లో స్లీపర్ బస్ అనే బ్రేకింగ్ న్యూస్ వినాల్సి వస్తోంది. అన్ని వైపుల నుంచీ సిఫార్సులు వెల్లువెత్తడంతో స్లీపర్ బస్సుల నిషేధం దిశగా అడుగులు పడుతున్నాయి. వేలకొద్దీ ఉన్న స్లీపర్ బస్సులను ఉన్నపళంగా రద్దు చేయడం సాధ్యమేనా? అనే సందేహాలకు సమాధానం కూడా ఉంది. చిత్తశుద్ధి ఉంటే కేవలం రెండేళ్లలోనే స్లీపర్ బస్సులను నిర్మూలించవచ్చు.



# ఆత్మకూర్ ని నియోజకవర్గ కేంద్రం చేయాలి

**టీ మీడియా ఏప్రిల్ 8 ఆత్మకూర్:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక కన్యకా పరమేశ్వరి టెంపుల్ దగ్గర ఉన్న వాసవి మాత ఫంక్షన్ హాల్ లో డీలిమినేషన్ ప్రక్రియ ప్రారంభం నేపథ్యంలో ఆత్మకూర్ మండల పట్టణ నాయకులు అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు మా ప్రయత్నాలను కొనసాగిస్తూ అవసరమైతే దీక్ష కార్యక్రమాలు, ధర్నా కార్యక్రమాలు చేసి ఆత్మకూరు నియోజకవర్గంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే విధంగా చేయాలని అన్నారు. అందుకు ఆత్మకూరు మండల మరియు పట్టణ నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అందరూ కలిసి ఒక తాటిపైకి వచ్చి ఇట్టి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం పట్టణ ముఖ్య నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు యువకులు పెద్దలు వ్యాపారవేత్తలు వివిధ కుల సంఘ నాయకులు రిటైర్డ్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## పని చేయని ఆర్వో ప్లాశీట్లు

# దాహంతో ప్రజలు బేజారు

**టీ మీడియా ,ఏప్రిల్ 8,పెబ్బేరు :**పెబ్బేరు పట్టణ వాసులు ఎండలు తీవ్రమవడంతో దాహంతో ప్రైవేటు ఆర్వో ప్లాంట్ల వైపు పరుగులు తీస్తున్నారు ఇటు పట్టణంలోనీ అంబేద్కర్ నగర్ లో చేపల మార్కెట్ దగ్గర గ్రంథాలయం పక్కన పోలీస్ స్టేషన్ ఎదురుగా వున్న నిర్వహణలో లేక వృథాగా వున్న ఆర్వో ప్లాంట్లూ ప్రజలు ఒకపూట తిండి లేక ఉంటారే మో కానీ తాగు నీరు లేకుండా ఉండలేరు పైగా మన ఆరోగ్యశీ కొరకు వేసవిలో నీరు ఎక్కువగా తీసుకోవాలని ఆనీటి కొరకు పరుగులు తీస్తున్న ప్రజలు ఇప్పటికైనా మున్సిపాలిటీ పాలకవర్గం ప్రభుత్వ అధికారులు స్పందించి ఆర్వో ప్లాంట్లను మరమ్మతులు చేసి భవిష్యత్తు కార్యాచరణ సిద్ధం చేయాలని ప్రజలతాగు నీటి సమస్య ను తీర్చాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు

# అసోం, కేరళ, పుదుచ్చేరి ఎన్నికలకు సర్వం సిద్ధం



## • గురువారం జరగనున్న పోలింగ్

**టీ మీడియా, ఏప్రిల్ 8, ఢిల్లీ బ్యూరో :** కేరళ, పుదుచ్చేరి, అసోంలో అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. గురువారం ఎన్నికలు జరగనున్న అసెంబ్లీ స్థానాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపింది. శాంతిభద్రతల పరిరక్షణ కోసం 76 వేల మంది పోలీసు, కేంద్ర బలగాలను మోహరించినట్టు పేర్కొంది. వేసవి తీవ్రత దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పింది.

### ఎన్నికల బరిలో నిలిచిన 722 మంది అభ్యర్థులు

అసోం అసెంబ్లీలోని 126 స్థానాలకు గురువారం పోలింగ్ జరగనుంది. మొత్తం 35 జిల్లాల్లో 31 వేల 490 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ జరగనుంది. మొత్తం 126 నియోజకవర్గాల్లో బరిలో నిచిలిన 722 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. మొత్తం అభ్యర్థుల్లో కేవలం 59 మంది మాత్రమే మహిళలు ఉండటం గమనార్హం. కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 99 స్థానాల్లో, బీజేపీ 90 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 2.5 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వారిలో 1.25 కోట్ల మంది మహిళలు ఉన్నారు. 6.42 లక్షల మంది తొలిసారి ఓటు వేయనున్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా ఎన్నికల సంఘం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేయడం సహా కేంద్ర సాయుధ బలగాలను భారీగా మోహరించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. గతంలో పలు విడతలుగా జరిగిన ఎన్నికలకు భిన్నంగా, ఈసారి అసోంలో కేవలం ఒకే దశలో పోలింగ్ జరగనుంది.

### 30,495 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఈసీ

శాసనసభ ఎన్నికలకు కేరళ సిద్ధమైంది. గురువారం ఎన్నికలు జరగనున్న 140 అసెంబ్లీ స్థానాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఈ ఎన్నికల్లో 883 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 2.71 కోట్ల మంది ఓటర్లు తేల్చనున్నారు. ఇందులో 1.32 కోట్ల మంది పురుషులు, 1.39 కోట్ల మంది మహిళలు, 273 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. అటు దాదాపు 2.42 లక్షల మందికి పైగా విదేశీ ఓటర్లు ఉన్నారని ఎన్నికల సంఘం తెలిపింది. కేరళలో ఓటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు 30 వేల 495 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. పలుచోట్ల ఓటర్ల సౌకర్యార్థం అదనపు పోలింగ్ బూత్‌లను సిద్ధం చేసినట్టు చెప్పారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సుమారు 1.46 లక్షల మంది అధికారులు విధుల్లో ఉన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం 76 వేల మంది పోలీసు, కేంద్ర బలగాలను మోహరించినట్టు ఈసీ తెలిపింది. వేసవి తీవ్రత దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. కాగా, ఈ ఎన్నికల్లో ప్రధానంగా ాణఖీ, ఖణఖీ, చీణూ కూటముల మధ్య పోటీ నెలకొంది.

### బరిలో 294 మంది అభ్యర్థులు

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో 30 స్థానాలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ జరగనుంది. ఎన్నికల కోసం 1,099 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పుదుచ్చేరి, కారైకల్, మాహే, యానాం ప్రాంతాలలో కలిపి అసెంబ్లీలో ముప్పై సీట్లకు 294 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అయితే, ప్రధానంగా ఎన్?డీఏ-ఇండియా కూటమికి మధ్య పోటీ నెలకొంది. ఇక్కడ మొత్తం 9,48,977 మంది ఓటర్లు ఉండగా, అందులో 4,45,761 మంది పురుషులు, 5,03,076 మంది మహిళలు, 140 మంది ట్రాన్స్?జెండర్లు ఉన్నారు.

### మే 4న వెలువడనున్న ఎన్నికల ఫలితాలు

ప్రస్తుతం 5 రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తొలి విడతలో కేరళ, పుదుచ్చేరి, అసోంలో ఏప్రిల్ 9న ఎన్నికలు నిర్వహించనుండగా తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. ఇక బంగాల్‌లో 2 విడతలుగా ఓటింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 23న, రెండో విడత 29న నిర్వహించనున్నారు. ఎన్నికల ఫలితాలను మే 4న వెలువడనున్నాయి.

# ఆర్థికానికి ఊతమిచ్చేలా రహదారుల నిర్మాణం

## • పోర్టుల్ని అనుసంధానించాలి: సీఎం చంద్రబాబు

**టీ మీడియా, ఏప్రిల్ 8, అమరావతి బ్యూరో :** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జాతీయ రహదారులు రాష్ట్రంలోని పోర్టులతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలను కనెక్ట్ చేసేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. గోదావరి పుష్కరాల్లోపే రహదారుల నిర్మాణం, మరమ్మత్తులు పూర్తి కావాలని స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో రహదారులు భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ, పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగం, వివిధ రాష్ట్రాలను అనుసంధానించేలా జాతీయ రహదారి ప్రాజెక్టుల నిర్మాణంపై చర్చించారు. రాష్ట్రంలో రహదారుల నిర్వహణ పటిష్టంగా ఉండాలని ఆదేశించారు. మొత్తంగా 45,433 కిలోమీటర్ల మేర రోడ్లు ఉంటే వాటిల్లో ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేయాల్సి ఉందన్నారు. ప్రజలకు రోడ్ల వల్ల ఇబ్బంది లేకుండా చూడాలని స్పష్టం చేశారు.



### రోడ్ల నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియగా చేపట్టాలని, ఎక్కడైనా

రోడ్లకు గుంతలు పడితే వాటినే వెంటనే సరిదిద్దితే ఇక ఇబ్బందులు ఉండవని సీఎం చంద్రబాబు సూచించారు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలాంటి పద్దతులను అవలంబిస్తున్నారనే అంశాన్ని అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఆర్ అండ్ బీ రహదారుల మెయింటెనెన్స్ కోసం నిధుల కొరత లేకుండా చూడాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహదారుల నిర్మాణం జరగాలన్నారు.

### రోడ్ల నిర్వహణలో చర్యలు

రహదారి నిర్వహణకు ప్రామాణికతను నిర్దేశించాలని, స్థానికంగా భౌగోళిక పరిస్థితులు, వాతావరణం అంశాలను పరిగణనలోకి తీసుకుని రోడ్ల నిర్వహణలో చర్యలు చేపట్టాలని చంద్రబాబు చెప్పారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, బ్లాక్ కాటన్ సాయిల్ ఉన్న చోట హైబ్రీడ్ మోడల్ లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్ల నిర్మాణం చేపడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. కాలువలు ఉన్న 570 కిలోమీటర్ల మేర రహదారులు పదే పదే ధ్వంసం అవుతున్నాయని, ఆయా ప్రాంతాల్లో ఏ మెటీరియల్‌తో రోడ్ల నిర్మాణం జరిగితే బాగుంటుందనే అంశంపై యూనివర్శిటీల్లో అధ్యయనం చేయిస్తే కొత్త ఆవిష్కరణలు వస్తాయన్నారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మొత్తంగా 471 గ్రామాల్లో రోడ్లను మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రోడ్ల అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా పనులు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. పుష్కరాలకు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో రూ.400 కోట్లతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలని, దీని కోసం సాస్కీ నిధులను వినియోగించుకోవాలని సూచించారు. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు ఇవ్వాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని అధికారులకు చెప్పారు.

### ఆర్థిక లావాదేవీలకు కేంద్రంగా పోర్టులు

రాష్ట్రంలోని పోర్టులను కనెక్ట్ చేసేలా జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టాలని స్పష్టం సీఎం చంద్రబాబు చేశారు. ఆర్థిక లావాదేవీలకు కేంద్రంగా పోర్టులు ఉన్నాయని తూర్పు భారతంలో తీర ప్రాంతం, పోర్టుల విషయంలో ఏపీ కీలకంగా ఉందని చెప్పారు. ఈస్ట్-వెస్ట్ కారిడార్?గా జాతీయ రహదారుల నిర్మాణం జరగాలన్నారు. ఈ రకమైన కనెక్టివిటీని పెంచడం ద్వారా లాజిస్టిక్స్ వ్యయం గణనీయంగా తగ్గించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. లాజిస్టిక్స్ రంగాన్ని రాష్ట్రంలో అభివృద్ధి చేసేలా పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టాలని, దీని నిమిత్తం ఏపీ లింక్ ద్వారా ఆర్థిక వనరుల్ని సమకూరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాల ద్వారా సామాన్యుడికి సౌకర్యాలు పెరగడం సహా ఆర్థిక లావాదేవీలు జరగాలని చెప్పారు. ప్రభుత్వం ప్రజాధనాన్ని అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్న ప్రతి పైసా సద్వినియోగం చేస్తూ అత్యుత్తమ ఫలితాలు రాబట్టాలన్నారు. ప్రస్తుతం 73 శాతం కార్గో రోడ్ రవాణ ద్వారానే వెళ్తోందని సీఎం వెల్లడించారు. రైల్వే ద్వారా వెళ్లే కార్గో వ్యయం తక్కువగా ఉన్నట్టే రహదారుల కార్గో వ్యయం కూడా తగ్గాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టుల మధ్యనున్న ప్రాంతాలను అనుసంధానిస్తూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలని ఆయా పోర్టులను అనుసంధానం చేసే సమయంలో ఆయా పోర్టులకు సమీపంలోని పొరుగు రాష్ట్రాల సరిహద్దులను కలుపుకుని వెళ్లేలా ప్రధాన రహదారులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు ఉండాలని స్పష్టం చేశారు.

### ప్రధాన నగరాలను ఏపీని కనెక్టు చేసేలా

జాతీయ రహదారులకు సమీపంలో ఉండే ప్రాంతాల అభివృద్ధి జరగాలని చంద్రబాబు చెప్పారు. జాతీయ రహదారులతో పాటు దేశ నిర్మాణం జరగాలన్నారు. ఏపీ పారిశ్రామిక, ఉద్యాన ఉత్పత్తుల కేంద్రంగా మారుతోందని, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు కనెక్టు చేసేలా రహదారులు రావాలని సూచించారు. వివిధ నగరాలకు రింగ్ రోడ్లు వస్తే ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం అవుతాయన్న సీఎం, పొరుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రధాన నగరాలను ఏపీని కనెక్టు చేసేలా రహదారుల నిర్మాణం జరగాలన్నారు. ఖరగ్ పూర్- అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-శ్రీశైలం డోర్నాల హైవే, కల్వకుర్తి-నంద్యాల హైవే వంటి జాతీయ రహదారుల నిర్మాణం జరిగితే కనెక్టివిటీ మరింత పెరుగుతుందని చెప్పారు. వివిధ కారిడార్ల ద్వారా 1335 కిలోమీటర్ల జాతీయ రహదారుల రెండేళ్లలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ ఏడాదిలో 24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలని ఆదేశించారు. రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, కర్నూలు, నెల్లూరు ప్రాంతాల్లో అవుటర్ కారిడార్ మోడల్స్?ను అధ్యయనం చేయాలని నిర్దేశించారు. ఈవీ బస్సుల వినియోగం పెరగాలి : అతి తక్కువ వ్యయంతో ప్రజా రవాణా అందుబాటులోకి వచ్చేలా ఈవీ బస్సుల వినియోగం పెరగాలని చంద్రబాబు అన్నారు. క్లీన్ ఫ్యూయెల్ వినియోగం ఎక్కువ జరిగితే ఖర్చు తగ్గుతుందని తెలిపారు. సోలార్ పవర్?ను సమర్థంగా నిర్వహించడం ద్వారా విద్యుత్ కొనుగోలు ధరను సుమారు రూపాయి మేర తగ్గించగలిగామని వెల్లడించారు. కాస్ట్ ఆప్టిమైజేషన్ ఆఫ్ ఫ్యూయల్ విధానంపై దృష్టి సారిస్తే తక్కువ ఖర్చు, ఎక్కువ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈవీ బస్సులకు కిలోమీటరుకు 72 రూపాయల వ్యయం అవుతోందని, వివిధ మోడళ్లను అధ్యయనం చేసి అతి తక్కువ వ్యయంతో ఈవీలను ఆపరేట్ చేయాలని దిశానిర్దేశం చేశారు. ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్టాండర్డైజేషన్ లాంటి అంశాలను పరిశీలించాలని చెప్పారు. అన్నీ కేటగిరీల్లోనూ ఏపీ ఈవీ బస్సులే ఉండాలని, ఈ - సైకిళ్ల వినియోగం మరింతగా పెంచేలా ప్రమోట్ చేయాలని సూచించారు. ఈ-సైకిళ్లు మాస్ ట్రాన్ పోర్టుగా మారేంతగా ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం స్పష్టం చేశారు.

# 12 నిమిషాల్లో మొత్తం ఖాళీ

## • కాశీబుగ్గ బంగారం చోరీ కేసులో విస్తుపోయే విషయాలు

**టీ మీడియా, ఏప్రిల్ 8,శ్రీకాకుళం** :జిల్లా కాశీబుగ్గలో భారీగా బంగారం చోరీ ఘటన కలకలం రేపడంతో పాటు అంతర్రాష్ట్ర ముఠా కార్యకలాపాలు, భద్రతా వైఫల్యాలను మరోసారి బయటపెట్టింది. పలాస-కాశీబుగ్గ పట్టణాలకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో సంబంధాలు ఉన్నాయి. వాణిజ్య, వ్యాపార పరమైన పనులకు అనేక మంది ఇతర రాష్ట్రాల నుంచి కాశీబుగ్గ ప్రాంతానికి వస్తూ ఉంటారు. ఇదే దొంగలకు అదనుగా మారింది. వీరంతా కొన్ని రోజుల తరబడి ఇక్కడే మకాం వేసి ఉత్తరాంధ్ర జిల్లాల్లో దోపిడీ నేరాలకు పాల్పడుతున్నారు.




### ఘటనలో మొత్తం ఎనిమిది మంది నిందితులు

పలాస-కాశీబుగ్గ పట్టణంలో మారణాయుధాల వినియోగం, తుపాకుల సంస్కృతి, సుపారీ హత్యలు సర్వసాధారణమైపోయాయి. నేరాలు, దోపిడీల తర్వాత వారికి దొరికిన వాటిని నిందితులు వాటాలు పంచుకుని ఇక్కడి నుంచి రోడ్డు లేదా రైలు మార్గంలో స్వస్థలాలైన పశ్చిమ బెంగాల్, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్‌లకు తిరిగి వెళ్లిపోతారు. అంతవరకు మాత్రం ప్రైవేటు లాడ్జిల్లో నిందితులు తలదాచుకుంటారు. మంగళవారం(7-04-26) జరిగిన దోపిడీ ఘటనలో మొత్తం ఎనిమిది మంది పాల్గొనగా వారిని అక్కడి నుంచి బయటకు పంపించేందుకు మరో నలుగురు వారికి భాగస్వాములైనట్లు విచారణలో తెలిసింది. మంకినమ్మ గుడి సెంటర్ సమీపంలో ఉదయం 11 గంటలకు గుర్తుతెలియని ఒక కారు, నాలుగు ద్విచక్ర వాహనాలు వచ్చి ఆగినట్లు సమాచారం. చోరుల వయసు దాదాపు 25 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటుందని తెలిసింది. ఆ ప్రాంతంలో ఉన్న సీసీ ఫుటేజీ పరిశీలిస్తే ముఖానికి మాస్కులు, చేతిలో శిరస్త్రాణం ఉన్న ఆరుగురు దుండగులు శ్రీవెంకటేశ్వర జ్యువెలర్స్ దుకాణం పరిసరాల్లో మధ్యాహ్నం 12:36 గంటలకు తిరుగుతూ కనిపించారు. ఇద్దరు వ్యక్తులు కూడా ద్విచక్ర వాహనాల్లో అదే రోడ్డులో తిరిగారు. వేర్వేరు మార్గాల్లో పరారీ : దుండగులు 12.37 నిమిషాలకు నగలు దుకాణంలోకి ప్రవేశించారు. దొరికిన బంగారమంతా కొల్లగొట్టి అక్కడి నుంచి 12.49 నిమిషాలకు తిరిగి వెళ్లి పోయారు. 12 నిమిషాల వ్యవధిలో అక్కడ ఉన్న మొత్తాన్ని ఊడ్చేశారు. అనంతరం నలుగురు మంకెనమ్మ గుడి వైపు వెళ్లగా మరో ముగ్గురు మాత్రం అక్కడే నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలపై వేర్వేరుగా పరారయ్యారు. వాహనాలకు మాత్రం నంబరు ప్లేట్లు లేకుండా జాగ్రత్త పడ్డారు. నేరం చేసిన వారిలో నలుగురు మాత్రమే పాత జాతీయ రహదారిపైకి చేరారు. మిగిలిన వారు కోసంగిపురం, పట్టణంలోని సంత మార్గాల్లో వేరేచోటికి పారిపోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

చోరీలో పాల్గొన్న వారిలో ఒకరు స్పష్టంగా తెలుగులో మాట్లాడలేదు అని బాధితులు వెల్లడించారు. మిగిలిన వారంతా బెంగాలీ, ఒడిశా, హిందీ తరహా భాషలో మాట్లాడారని, వారి మాటలు అర్థం కావడం లేదని బాధితులు పోలీసులకు వివరించారు. నేరానికి ముందే ఆ ప్రాంతమంతా రెక్కీ నిర్వహించి ఉంటారని నిర్ధారించిన పోలీసులు మూడు రోజుల ముందునుంచి వారి రాకపోకలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు.

# హర్మోజ్ జలసంధికి తెలుగు నేలకు సంబంధం

## • రాజుల గెలుపు ఓటములను శాసించింది

**టీ మీడియా, ఏప్రిల్ 8, ఢిల్లీ బ్యూరో :** ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో వార్తల్లో నిలుస్తున్న అత్యంత కీలకమైన సముద్ర మార్గం హర్మోజ్ జలసంధి. ఒకప్పుడు ఇదే ప్రాంతం మన తెలుగు నేల చరిత్రను, రాజుల గెలుపు ఓటములను శాసించింది. ఈ సముద్ర మార్గాన్ని మన పూర్వీకులు, కవులు ముద్దుగా హురుమంజి లేదా హెురమంజి అని పిలిచేవారు. విజయనగర సామ్రాజ్య కాలంలో ఈ ప్రాంతం నుంచే మన తెలుగు నేలకు భారీ స్థాయిలో విదేశీ వ్యాపారం జరిగేదని చరిత్ర చెబుతోంది. మన పురాతన కావ్యాలు సైతం ఈ వ్యాపార గొప్పదనాన్ని అద్భుతంగా వర్ణించాయి. మధ్యయుగంలో కాకతీయ రాజులకు, విజయనగర చక్రవర్తులకు యుద్ధాల్లో గెలవాలంటే అత్యుత్తమ జాతి అశ్వాలు ఎంతో అవసరం. ఆ సమయంలో అరేబియా, పర్షియా దేశాల నుంచి అత్యంత వేగంగా పరుగెత్తే మేలు జాతి గుర్రాలు ఇక్కడి నుంచే వచ్చేవి. ఈ హురుమంజి రేవు నుంచే ఓడల ద్వారా ఆ అశ్వాలు ఆంధ్రాలోని మన కోస్తా తీరాలకు చేరుకునేవి. మోటుపల్లి, మచిలీపట్నం రేవులకు వచ్చే ఈ గుర్రాల గురించి శ్రీకృష్ణదేవరాయలు తన ఆముక్తమాల్యదలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. హురుమంజి నుంచి వచ్చే గుర్రాలు, ఏనుగులు శత్రువుల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. మన సొంత రేవులను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన నాడే గుర్తించారు. తెలుగు కవి సార్వభౌముడు శ్రీనాథుడు తన హరవిలాసం కావ్యంలోనూ ఈ ప్రాంతం గురించి అద్భుతమైన పద్యాలు రాశారు. అవచి తిప్పయ్య శెట్టి అనే గొప్ప వ్యాపారి వ్యాపార నైపుణ్యాన్ని అందులో వివరించారు. ఆయన హురుమంజి నుంచి అత్యంత వేగంగా పరుగెత్తే అందమైన గుర్రాలను తీసుకువచ్చేవాడని ఆ కావ్యంలో కళ్లకు కట్టినట్లు చూపించారు. కేవలం యుద్ధ అశ్వాలు మాత్రమే కాకుండా ఎన్నో అత్యంత విలువైన వస్తువులు ఈ హురుమంజి నుంచి మన సీమకు దిగుమతి అయ్యేవి. పర్షియన్ గల్ఫ్ ప్రాంతం నుంచి అత్యంత నాణ్యమైన ఆణిముత్యాలు మన రాణుల అలంకరణ కోసం ఇక్కడికి చేరుకునేవి. ఆ ముత్యాల సౌందర్యాన్ని మన కవులు కావ్యాల్లో గొప్పగా పొగిడారు. వీటితో పాటు పర్షియా నుంచి సుగంధ ద్రవ్యాలు, ప్రత్యేకమైన గులాబీ పన్నీరు మన రాజుల దర్బారులకు వచ్చేవి. అలాగే ఎండిన పండ్లు, బాదం, పిస్తా వంటి ఖరీదైన ఆహార పదార్థాలు కూడా ఇక్కడి నుంచే రవాణా అయ్యేవి. నాణ్యమైన ముఖమల్ పట్టు వస్త్రాలు ఈ రేవు మీదుగానే మన నేలకు దిగుమతి అయ్యేవని చరిత్ర చెబుతోందప్రస్తుత హర్మోజ్ జలసంధి కేవలం ఒక చమురు రవాణా కేంద్రం మాత్రమే కాదు. ఒకప్పుడు మన తెలుగు రాజ్యాల సైనిక బలానికి, అంతులేని సిరిసంపదలకు అది ఒక రాచమార్గం. ఆనాటి మన వర్తకులు సముద్రాలపై ఆధిపత్యం చెలాయించి దేశానికి అపారమైన సంపదను తీసుకువచ్చారు. మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, ప్రపంచాన్ని వణికిస్తున్న సముద్ర మార్గంగా హర్మోజ్ జలసంధి మార్గం ఆగితే చమురు ఆగుతుంది. చమురు ఆగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతుంది. అంతటి ప్రాముఖ్యత ఉన్న ఈ హర్మోజ్.. ఒకప్పుడు మన తెలుగు రాజ్యాల యుద్ధ శక్తి, వాణిజ్య సంపదకు నేరుగా అనుసంధానమైందంటే ఆశ్చర్యమే. నేడు ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఈ జలసంధి, అప్పట్లో మన చరిత్రను ప్రభావితం చేసింది.





